ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 09.07.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. 2025 డిసెంబర్ నాటికి కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అధికారులను ఆదేశించారు.
2. మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించే లక్ష్యంతో స్వయం- సహాయక బృందాలకు ఈ ఏడాది 20 వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను మంజూరు చేయనున్నట్లు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రకటించారు.
3. రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల ను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహిస్తోందని BRS కార్యనిర్వాహక అధ్యక్షులు తారక రామారావు ఆరోపించారు.
4. టీ20 వరల్డ్ కప్ లో ప్రతిభ కనబర్చిన ఇండియా బౌలర్ సిరాజ్ కు ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం కేటాయించనున్నట్లు రాష్ట్రప్రభుత్వం తెలిపింది.

**CM OVERALL :** డిసెంబర్ 2025 నాటికి కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి జిల్లా అభివృద్ధిపై ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాగునీరు, విద్య, వైద్యం, పలు అంశాలపై చర్చించారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ను సందర్శించి.. కార్యచరణ ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి ప్రకటించారు. ప్రతీ నెలా ప్రాజెక్టు పనుల్లో పురోగతిపై సమీక్ష నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. **(STRINGER)**

**CM REVENTH :** అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి **ఉమ్మడి** మహబూబ్ నగర్ జిల్లా పర్యటనలో భాగంగా 400 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చేశారు. పాలమూరు యూనివర్సిటీలో 42 కోట్ల 40 లక్షల రూపాయలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. MVS ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 10కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న బాలికల హాస్టల్ కు, దేవరకద్రలో 6 కోట్ల 10 లక్షల రూపాయలతో చేపట్టిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి, మహబూబ్ నగర్ రూరల్ లో 3కోట్ల 25 లక్షల రూపాయల తో నిర్మిస్తున్న KGVB భవ నానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. **(STRINGER)**

**SHG :** మహిళ వ్యాపారస్థులను ప్రోత్సహించే దిశగా స్వయం- సహాయక బృందాలకు ఈ ఏడాది 20 వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను మంజూరు చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినట్లు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రకటించారు. ములుగు కలెక్టరేట్ కాంప్లెక్స్ లో ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి- దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఉపకరణాలు , ఆర్థిక సహాయం అందించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు తోడ్పాటునివ్వాలని సీతక్క సూచించారు. వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా 75 కోట్ల రూపాయలను కేటాయించిందని మంత్రి పేర్కొన్నారు. **(PTC)**

**NHAI :** రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి తమ పూర్తి సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రహదారుల నిర్మాణానికి ఏవైనా ఆటంకాలు ఉంటే వాటిని తొలగిస్తామని **ఆయన** స్పష్టం చేశారు. భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏ) ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో హైదరాబాద్ లో ఈ రోజు సమావేశమయ్యారు. హైదరాబాద్, మన్నెగూడ రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సూచించారు. కాంట్రాక్టు సంస్థతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులు కూడా వెంటనే మొదలు పెట్టాలని వారికి సూచించారు.**(PN)**

**KTR :** రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల ను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహిస్తోందని BRS కార్యనిర్వాహక అధ్యక్షులు తారక రామారావు ఆరోపించారు. ఈ విషయంలో కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అవలంభిస్తోందని విమర్శించారు. పార్టీ సీనియర్ నాయకుడు హరీష్ రావు, పార్టీ పార్లమెంటరీ నాయకుడు సురేశ్ రెడ్డితో కలసి ఆయన ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు పార్టీ ఫిరాయింపులు జరిగాయని కేటీఆర్ అన్నారు. 6 గ్యారెంటీలను అమలు చేస్తామంటూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన

కాంగ్రెస్ పార్టీ.. ఆరుగురు బీఆర్ఎస్ శాసనసభ్యులు, ఆరుగురు బీఆర్ఎస్ శాసనమండలి సభ్యులను , ఒక రాజ్యసభ సభ్యుడిని తమ పార్టీలోకి చేర్చు కుందని విమర్శించారు. ఈ వ్యవహారంలో ఢిల్లీలోని రాజ్యాంగ నిపుణులతో చర్చించి కాంగ్రెస్ పార్టీపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని తారక రామారావు వెల్లడించారు. **(PN)**

**EDUCATION :** సహకార విద్యా వ్యవస్థ నిర్మాణానికి రాష్ట్రాలు-కేంద్రపాలిత ప్రాంతాలు కలిసి పనిచేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ పిలుపునిచ్చారు. విద్య, అక్షరాస్యత అనే అంశంపై ఈరోజు ఢిల్లీలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వచ్చే ఐదేళ్లకు గానూ పాఠశాల విద్య, సమగ్ర అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికపై ఈ సందర్భంగా చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యమైన వికసిత్ భారత్ సాధించడంలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని కేంద్రమంత్రి పేర్కొన్నారు. **(NSD)**

**BANDI SANJAY :** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని వేములవాడ , కొండగట్టు, ఇల్లందుకుంట ఆలయాలను ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేయనున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆయా ఆలయాల అభి వృద్ధిపై కేంద్ర మంత్రి గజేంద్ర షెకావత్ తో చర్చిస్తానని తెలిపారు. వేములవాడ నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన మున్నూరుకాపు సంఘం భవన నిర్మాణాని కి జరిగిన భూమి పూజలో పాల్గొన్నారు. తనకు భారీ మెజారిటీ అందించిన వేములవాడ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తానని బండి సంజయ్ చెప్పారు. **(PTC)**

**WARANGAL CITY :** వరంగల్ నగరాన్ని బెస్ట్ సిటీ గా తీర్చిదిద్దడమే ధ్యేయమని కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి అన్నారు. కుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఇనుగాల వెంకట రామిరెడ్డి ఈ రోజు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్య శారదను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. నగారాభివృద్ధికి చేప ట్టాల్సిన అనేక కార్యక్రమా లు, అభివృద్ధి పనులపై చర్చించారు. **(PTC)**

**SIRAJ :** అంతర్జాతీయ క్రికెట్ లో మన దేశానికి, మన రాష్ట్రానికి గొప్ప పేరు , గౌరవాన్ని తెచ్చిన భారత ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ సిరాజ్ ను ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి అభినందించారు. టీ- 20 వరల్డ్ కప్ ను గెలుచుకున్న అనంతరం హైదరాబా ద్ చేరుకున్న సిరాజ్ ఈరోజు ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో

మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా సిరాజ్ ను రేవంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. మహ్మద్ సిరాజ్ అద్భుతమైన ప్రతిభ వల్లే అత్యున్నత స్థాయి క్రికెటర్లలో ఒక రిగా నిలిచారని ముఖ్యమంత్రి ప్రశంసించారు. సిరాజ్ కు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉద్యోగం , ఇంటి స్థలం కేటాయించాలని అధికారులను ఆదేశించారు. **(PN)**

**WEATHER :** వచ్చే 24 గంటల్లో తెలంగాణలోని ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. రానున్న 5 రోజుల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీస్తాయని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. **(PN)**

**ASIFABAD RAINS :** ఆసిఫాబాద్ జిల్లాలో నిన్న సాయంత్రం నుండి విస్తారంగా వర్షాలు కురువగా ఈ రోజు పలు మండలాల్లో వాగులు ఉప్పొంగి గ్రామాల మధ్య సంబంధాలు తెగిపోయాయి. జిల్లాలో నిన్న ఉదయం నుండి ఈ ఉదయం వరకు 44.5 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం కురిసింది. దీనితో ఆసిఫాబాద్ మండలంలోని అప్పపెల్లి, గుండి, గుడిగుడి గ్రామాలకు వెళ్లే మార్గమధ్యంలో ఉన్న వాగులు ఉప్పొంగడంతో జిల్లా కేంద్రంతో వాటి సంబంధాలు తెగిపోయాయి. కెరమెరి మండలంలోని లక్మాపూర్ వాగు ఉప్పొంగి ప్రవహిస్తుండగా, తిర్యాని మండలంలోని గుండాల వెళ్ళే మార్గంలో ఒర్రె , వాంకిడి మండలం నుండి కాగజ్ నగర్ వెళ్లే మార్గమధ్యలో ఉన్న పెద్దవాగు ప్రవహిస్తున్నాయి. దీనితో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. **(PTC)**

**BALKAMPETA ELLAMMA :** హైదరాబాద్ లోని బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం ఈరోజు అంగరంగా వైభవంగా ప్రారంభమైంది. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , GHMC మేయర్ విజయలక్ష్మీ ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ - అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. రేపు సాయంత్రం జరిగే అమ్మవారి రథోత్సవంతో ఈ వేడుక ముగుస్తుంది. **(MSL)**

**KHAMMAM :** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విద్యాలయాలకు సంబంధించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఖమ్మంలో ఈరోజు జరిగాయి. మొత్తం 8 జట్లు పోటీ పడగా, ఫైనల్స్ లో విజయవాడ క్లస్టర్ 3 సెలక్షన్ టీమ్

మీద ఉప్పల్ కేంద్రీయ విద్యాలయం-1 విజయం సాధించింది. ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన కబడ్డీ పోటీలను విద్యార్థులు ఎంతో ఆసక్తిగా తిలకించారు.  ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా కేంద్రీయ విద్యాలయం ఉందని, ఇక్కడ విద్యార్థులకు పాఠాలు బోధించడంతో పాటు క్రీడల్లో కూడా శిక్షణ ఇస్తున్నారని చెప్పారు.**(PTC)**

**EDUCATION:** Union Education Minister Dharmendra Pradhan has called upon States and Union Territories to work together for building a collaborative education system. Addressing the inaugural session of review meeting of Department of School Education and Literacy with States and UTs in New Delhi today, Pradhan shared his thoughts on the roadmap for the next five years for the holistic development of school education. He said that education is a key pillar of the Prime Minister Narendra Modi's vision of Viksit Bharat and called upon States and UTs to work together to achieve this goal.

**SIRAJ:** Chief Minister Revanth Reddy ordered the officials to allot a residential plot and a government job to Siraj on behalf of the State Government. The officials have been asked to identify a suitable land for a plot in Hyderabad or surrounding areas and also take steps to provide a government job to India's fast bowler Mohammad Siraj. He congratulated all rounder cricketer Mohammad Siraj for bringing laurels to the country and a great honour to the State in international cricket. Siraj, who reached Hyderabad after winning the T-20 world cup paid a courtesy call on the Chief Minister at the latter's residence this morning. On this occasion Chief Minister Revanth Reddy felicitated the international cricketer from Hyderabad Siraj. The Chief Minister praised Siraj for displaying his amazing talent in international cricket

**SHG :** Panchayat Raj and Rural Development Minister Danasari Anasuya alias (Seethakka) announced that the State Government would ensure 20,000 crore rupees in loans to self-help groups (SHGs) through bank linkage this year to encourage women entrepreneurs. She inaugurated an Indira Mahila Shakti canteen on the premises of the collectorate complex in Mulugu today. Speaking on the occasion, the minister stated that a total of four such canteens would be established in the district. The Minister added that Mee-Seva centres, event management firms, dairy farms, solar units, and other business ventures would also be run by the SHGs soon.Meanwhile, she also distributed two-wheelers and wheelchairs to the differently-abled people on the occasion. Mahabubabad MP Porika Balram Naik, District Collector T.S. Divakara, Additional Collector P. Srija, and others were present.

**WEATHER:** Heavy rain is likely to occur at isolated places in Adilabad, KomaramBheem Asifabad, Mancherial, Nirmal, Mulugu, Bhadradri Kothagudem, Sangareddy, Kamareddy districts of Telangana during the next 24 hours. The Meteorological Centre said in its daily weather report that thunderstorm accompanied by lightning and gusty wind is likely to occur at isolated places in all the districts of Telangana during the next five days. The southwest monsoon has been normal over Telangana. Heavy rainfall occurred at a few places in the Komaram Bheem Asifabad District of the State during the last 24 hours, the report added.

**CM :** Chief Minister Revanth Reddy directed officials to ensure completion of Kalwakurthy Lift Irrigation Project works by December 2025. He said he would hold a review meeting on the project